జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
ఆదివారం | 25 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 10

## అంతర్ జిల్లా దొంగల అరెస్ట్



2

# బీఆర్ఎస్ పార్టీ వల్లే నీటి కష్టాలు..

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఎత్తిపోతల పథకాలను పట్టించుకోలేదు - ఉత్తమ్
కాంగ్రెస్ పార్టీతోనే రైతుల సంక్షేమం - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
పలు రోడ్లకు నిధులు కేటాయింపు
నక్క గూడెం ఎత్తిపోతల పథకం శంకుస్థాపన
వ్యవసాయ పొలంలో రైతులతో సంభాషణ
మండలంలో మంత్రుల సుడిగాలి పర్యటన

చింతలపాలెం ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి) :- బిఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యం కారణంగానే కృష్ణ నీటి కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. చింతలపాలెం మండలం లో నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి, సినిమాటోగ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలు కట్టే ప్రతి రూపాయి కూడా ప్రజల కోసమే ఖర్చు చేసే విధంగా ఓ ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. గతంలో మహిళలందరికీ డ్వాక్రా పథకం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చాము. అప్పులు ఉన్న రాష్ట్రాన్ని ముందుకు ఎలా నడిపించాలో నఅందరం కూర్చుని ఓ నిర్ణయం తీసుకొని అభివృద్ధిని విధంగా ప్రణాళిక బద్ధంగా నడిపిస్తున్నామని అన్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకటో తారీకున జీతాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ సురక్షిత హస్తాల్లో ఉందని అన్నారు.

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పలు డ్యాం కట్టింది కాంగ్రెస్ పార్టీ హయాంలోనేనని అవి ఇప్పటికీ సురక్షితంగా నిలిచాయని, గత ప్రాజెక్టులపై అవాకూలు చావాకులు పేలిన వారి ..మిగతా 2లో

## సంత్ సేవలాల్ ఆశయాలే గిరిజనులకు స్ఫూర్తి

ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడలో ఘనంగా సేవాలాల్ 285 వ జయంతి వేడుకలు
సేవాలాల్ పాలరాతి విగ్రహంతో భారీ ర్యాలీ,బంజారా భవన్లో మహాబోగ్ కార్యక్రమం

2



## రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే



భువనగిరి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): శనివారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు,ఎంపిడిఓలు, ఎంపిఓలు,ఆర్.డబ్లు.ఎస్ పంచాయితీరాజ్ ఇంజనీర్లతో ఆయన సమావేశమై ఉపాధి హామీ పనులు,పి.ఎం.విశ్వకర్మ యోజన దరఖాస్తులు, వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన చర్యలను మండలాల వారిగా సమీక్షించారు.ఉపాధి పనులలో కూలీల శాతం పెరిగేలా చర్యలు తీసుకో వాలని,గ్రామ అవసరాలకు తగిన పనులు గుర్తించాలని,పి.ఎం.విశ్వకర్మ యోజన పథకం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కలిగించాలని, వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని సూచించారు.బల్క్ వాటర్, ఫిర్యాదులు,క్లోరినేషన్, ఓ.హెచ్.ఆర్.క్లీనింగ్, రిపేర్స్, బ్లీచింగ్ పౌడర్, స్టాక్ రిజిస్టర్ సంబంధించి ఏడు రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.రానున్న వేసవిని ..మిగతా 2లో



## రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

దృష్టిలో ఉంచుకొని మున్సిపల్,గ్రామ పంచాయ తీలలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, బోర్ వెల్స్ హ్యాండ్ పంపులు పరిశీలించి యాక్షన్ ప్లాన్ సమర్పించాలని, రిపేర్ల కోసం శాంక్షన్లు పొందాలని,చిన్న చిన్న రిపేర్లు వున్న వాటిని వెంటనే బాగు చేయించాలని,పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని ఆదేశించారు.మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్య వేక్షించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అధినం కలెక్టర్ జి.వీరారెడ్డి,జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కృష్ణన్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్ కరుణాకరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగల అరెస్ట్

దీజే సౌండ్ సిస్టమ్,ఎలక్ట్రానిక్ పరికరాలు దొంగతనం చేసిన నలుగురు దొంగలు.

సూర్యాపేట సబ్ డివిజన్ డి ఎస్ పి రవి.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):ప్రతి రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఉదయం జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై సూర్యాపేట పట్టణం పరిధి జనగాం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న గూడ్స్ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో సౌండ్ సిస్టం కు సంబందించిన ఎలక్రానిక్ పరికరాలను గుర్తించడం జరిగినది.వాహనంలో ఉన్న నల్గొండ జిల్లా అడివిదేవులపల్లి మండలానికి చెందిన కుర్ర తుల్చా అనే వ్యక్తిని విచారించగా దొంగిలించిన వస్తువులు అని ఒప్పుకున్నాడు.దీనిపై కేసు నమోదు చేసి విచారించగా కోదాడ కు చెందిన దరావత్ బాలకృష్ణ,బర్మావత్ గురు చరణ్,నల్గొండ జిల్లా కు చెందిన రమావత్ వంశీ లతో కలిసి దొంగతనాలకు పాల్పడ్డట్లు ఒప్పుకున్నాడు అని డి.ఎస్.పి రవి తెలిపినారు.నిందితుల నుండి 25 లక్షల విలువగల సౌండ్ సిస్టమ్స్ కు సంభందించిన ఎలక్ట్రానిక్ పరికరాలు 27-ఆంప్లిఫయర్లు,7-క్రాస్ ఓవర్స్,6-మిక్సర్లు స్వాధీనం చేసుకున్నారు.%ూ%-1 నిందితుడు కుర్ర తుల్చా పై గతంలో సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో బైక్ దొంగతనం కేసు కలదు.%ూ%-2 బాలకృష్ణ,%ూ%-3 గురు చరణ లపై గతంలో కోదాడ టౌన్ పి.యస్ లో గంజాయి కేసు లో ముద్దాయిలుగా గత నేర చరిత్ర ఉందని తెలిపారు.ఈ కేసు ను చేదించిన సూర్యాపేట పట్టణ సిఐ జి.రాజశేఖర్, ఎస్ ఐ లు యస్.కె.యాకూబ్, పి.లోకేష్, బాలక్రిష్ణ, మరియు క్రైమ్ సిబ్బంది కరుణాకర్,కృష్ణ,సైదులు,ఆనంద్,మధు,ఐ.టి సెల్ సుధాకర్,రవిలను సూర్యాపేట జిల్లా ఎస్ పి రాహుల్ హెగ్డే అభినందించి రివార్డ్స్ ప్రకటించారు.



# బీఆర్ఎస్ పార్టీ వల్లే నీటి కష్టాలు..

మొదటి పేజీ తరువాయి...

హయాంలో కట్టిన కాళేశ్వరం డ్యామ్ మూడు సంవత్సరాల్లోనే కృంగిపోయిందన్నారు. గత ప్రభుత్వం తప్పుడు విధానాలతో కృష్ణానది నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని అన్నారు. కృష్ణా నదిలో నీరు లేకపోవడం అంటే బిఆర్ఎస్ ప్రభుత్వం చేతకానితనం వల్లనే అని, దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులు తీవ్రస్థాయిలో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా ఆరు గ్యారెంటీలని అమలు చేస్తుందని, మరో రెండు రోజుల్లో ఉచితంగా 200 యూనిట్ల వరకు గృహాలకి అందించడం జరుగుతుందని, మహిళలు ఇబ్బంది పడకూడదని విపరీతంగా పెరిగిపోతున్న గ్యాస్ ధరలను దృష్టిలోనే ఉంచుకొని కేవలం 500 రూపాయలకు మాత్రమే గ్యాస్ ని అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిని, మంత్రులను కలవాలంటే చాలా తిప్పలు పడే వారు..





కానీ ఇప్పుడు అలా ఉండదు ఇది ప్రజా పాలన అని అన్నారు. రైతులతో, రైతు కూలీలతో మంత్రుల ముచ్చట నక్కగూడెం నుండి దొండపాడు వెళ్తున్న క్రమంలో వ్యవసాయ పొలంలో పనిచేస్తున్న కూలీలతో మంత్రులు ముచ్చటించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. దొండపాడు గ్రామంలోని 400 కోట్లతో పెట్టుబడితో ప్రారంభిస్తున్న ఇన్నోవేరా ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రాంత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవలాల్ ఆశయాలే గిరిజనులకు స్ఫూర్తి

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ లో ఘనంగా సేవాలాల్ 285 వ జయంతి వేడుకలు

సేవాలాల్ పాలరాతి విగ్రహంతో భారీ ర్యాలీ,బంజారా భవన్లో మహాబోగ్ కార్యక్రమం





మిర్యాలగూడ, ఫిబ్రవరి 24, ( ప్రజా జ్యోతి ): సంత్ సేవలాల్ ఆశయాలే గిరిజనులకు,యువతకు స్ఫూర్తి అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ),ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ లు అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలు శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అధికారికంగా నిర్వహించిన ఈ వేడుకల్లో ముందుగా నియోజకవర్గం మారుమూల తండాల నుండి భారీ సంఖ్యలో గిరిజనులు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకున్నారు, అక్కడినుండి ఎన్ఎస్పి క్యాంప్ లో ఉన్న బంజారా భవన్ (రాగ్యా నాయక్ భవన్ ) వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బంజారా మహిళలు సాంప్రదాయ వస్త్రాదారణతో, నృత్యాలతో, కోలాటం, డప్పు వాయిద్యం, డీజే మోతలతో రాజీవ్ చౌక్ మీదుగా బంజారా భవన్ చేరుకున్నారు. అనంతరం రమేష్ మహారాజ్ ఆధ్వర్యంలో మహా భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవలాల్ మార్గం అందరికీ అచరణీయమని చెప్పారు.అహింస మార్గాన్ని సూచించి,శాంతి, పరస్పర సహకారం కోసం కృషీ చేశారని మహనీయుడు సంత్ సేవాలాల్ అన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ, ప్రతి వ్యక్తి తనను తాను సంస్కరించుకోవాలని అనాడే చెప్పిన గొప్ప మనిషి అని పేర్కొన్నారు.ప్రతి తండాలు ,మారుమూల గూడెంలలో వారీ ఆశయాలను తీసుకపోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే సంత్ సేవలాల్ జయంతి వేడుకలకు అదనంగా మరో రూ.కోటి మంజూరు చేసిందని గుర్తు చేశారు.ప్రభుత్వ విప్ పదవి గిరిజనులకు ఇచ్చి ప్రాధాన్యత కల్పించారని తెపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, డిసిసి అధ్యక్షుడు కేతవత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దీరవత్ స్కైలాబ్ నాయక్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,రతన్ సింగ్ నాయక్, ఎంపీపీ నందిని రవితేజ,త్రిపురరాం జెడ్పీటిసి భారతి భాస్కర్ నాయక్,శ్రీనివాస్, కృష్ణయ్య, నాగు నాయక్, సిద్ధు నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్, నాగరాజు నాయక్, మాన్య నాయక్,రవి నాయక్, మాంగ్య నాయక్,చక్రి నాయక్,అశోక్ నాయక్, సీతారాం నాయక్, నెహ్రూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణాపురం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మునుగోడు శాసనసభ్యులు రాజ్ గోపాల్ రెడ్డి

ప్రాజెక్ట్ పనుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నాంపల్లి, ఫిబ్రవరి, 24(ప్రజాజ్యోతి): డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మునుగోడు నియోజక వర్గం నాంపల్లి మండలంలోనీ టిపి. గౌరారం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మణాపురం రిజర్వాయర్ నీ మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి సందర్శించి పనులను పరిశీలించినారు. ప్రాజెక్ట్ క్వాలిటీ వర్క్స్ ఎలా జరుగుతుందని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూనిర్వాసితులకు నష్టపరిహారం తదితర అంశాలని మునుగోడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన భూ నిర్వాసితులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ముంపు ప్రాంతంలో భూ నిర్వాసితులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి వారికి ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని పథకాలకు అర్హులుగా గుర్తించి వారికి నా సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా చూసే బాధ్యత నాపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాంపల్లి జెడ్పిటిసి ఏవి రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించండి

ఎఫ్‌టిఎస్




నల్లగొండ ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయా ల్లో పనిచేస్తున్న టెక్నికల్ స్టాఫ్ మరియు జిల్లా కోఆర్డినేటర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పౌర సంబంధాలు హర్కర్ వేణుగోపాల్ రావు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి సీతక్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహా, ధరణి కమిటీ మెంబర్ కోదండ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు జిల్లా కలెక్టర్లకు మరియు ఎమ్మెల్యేలకు ఎమ్మార్వోలకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఎఫ్.టి. ఎస్ లు కోఆర్డినేటర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తహశీల్దార్ కార్యాలయాలలో రికార్డ్స్, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు చేయుటకై 713 మంది ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ (ఎఫ్.టి. ఎస్) మరియు జిల్లా కోఆర్డినేటర్లు లను, టెండర్ ద్వారా ఈ సెంట్రిక్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా నియమించడం జరిగిందని నియామక సమయం లో ప్రతి 6 నెలలకు ఒకసారి ఇంక్రిమెంట్ ఉంటుందని తెలిపారు.కానీ ఇంక్రిమెంట్ లేకపోగా ఏ ఒక్క నెలలో కూడా సక్రమముగా మాకు జీతాలు చెల్లించిన దాఖలాలు లేవని వాపోయారు. గత మార్చి 2023 నుండి 2024 ఫిబ్రవరి నెల వరకు వేతనాలు పెండింగ్ పెట్టారు. జీత భత్యాలు కోసం గత ప్రభుత్వం ముఖ్య మంత్రి కి, సిఎస్ కి, సిసిఎల్ఏ నవీన్ మిట్టల్ కి మా సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చిన న్యాయం జరగలేదన్నారు. ప్రస్తుతం జీవో 63 పిఆర్సి-2020 ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్లకు ఇచ్చే వేతనం అమలు పరచాలని, ధరణి కంప్యూటర్ ఆపరేటర్లుగా మహిళలు కూడ విధులు నిర్వహిస్తున్న కారణముగా వారికి వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జీతాలను థర్డ్ పార్టీ ఏజెన్సీ రద్దు చేసి డిడి ఓ ద్వారా గాని, కలెక్టర్ ద్వారా గాని జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో మేము పలుమార్లు అధికారుల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి వారికి మా జీతాలు సమస్యలు రిప్రజెంటేషన్ చేసిన కూడా మాకు ఎటువంటి న్యాయం జరగలేదని కొన్ని సార్లు సెక్రటేరియట్ లోపటికి వెళ్లడానికి అనుమతి కూడా ఇవ్వలేదని కానీ ప్రజాపాలన ప్రభుత్వంలో మాకు స్వేచ్ఛగా సెక్రటేరియట్లో వెళ్లడం జరిగింది మమ్మల్ని మా సమస్యలను ప్రత్యేకంగా సిఎం దృష్టికి తీసుకెళ్లారు. మాకు న్యాయం జరుగుతుందని ఈ ప్రభుత్వం పై మాకు పూర్తి నమ్మకం ఉన్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నల్గొండలో మెగా జాబ్ మేళా...

దేవరకొండ గ్రామీణ ప్రాంత నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి.... సీఐ నరసింహులు.

దేవరకొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ): నల్గొండ లోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కళాశాలలో ఈనెల 26న ఉదయం 8 గంటలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబు మేల ను నిర్వహిస్తున్నట్లు దేవరకొండ సిఐ నరసింహులు పేర్కొన్నారు ఈ మెగా జాబు మేళలో 56 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు చాలా కంపెనీస్ రావడం వల్ల చాలామంది నిరుద్యోగులకు అవకాశం కలుగుతుందని



అన్నారు. ఆసక్తి కలిగిన దేవరకొండ గ్రామీణ ప్రాంతా నిరుద్యోగ యువతీ యువకులు తమ ధృవపత్రాలను జాగ్రత్త పరుచుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు..

## బదిలీపై వెళ్లిన ఎంపిడివో ఈదయ్యకు ఘన సన్మానం


చిలుకూరులో సన్మానం చేస్తున్న పలువురు ప్రజా ప్రతినిధులు



చిలుకూరు : ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): చిలుకూరు ఎంపిడివోగా పని చేసి బదిలీపై వెళ్లిన ఎంపిడివో ఈదయ్యను చిలుకూరు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీ సన్మాన కార్యక్రమంను వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని ఎక్కడ పనిచేసిన అంకితభావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఎంపీడీవో గా ఈదయ్య మండలంకు చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. మండల సమగ్రాభివృద్ధికి ఈదయకు కృషి చేశాడని అన్నారు. అనంతరం ఈదయ్యను ప్రతి ఒక్కరు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివాహ వార్షికోత్సవ వేడుకలు

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): సోలి దార్ తెలంగాణ బదిరుల ఆశ్రమ పాఠశాల లో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు సిరందాసు రవి లలిత దంపతుల ఎర్రవై నాల్గవ పెళ్లి రోజు వేడుకలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి వారు కేక్ కట్ చేశారు. విద్యార్థులు రవి లలిత దంపతులకు బొకేలు ఇచ్చి, పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎరుకొండ చంద్రయ్య,సైదా తదితరులు పాల్గొన్నారు





## విద్యార్థుల శ్రేయస్సు కోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ కృషి

దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

ఎంపీపీ కొండమల్లేపల్లి

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం ద్వారా వారి అభివృద్ధి కోసం కృషి చేయడం అభినందనీయమని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు . శనివారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మాథ్స్ సైన్స్ స్టడీ మెటీరియల్ పి.ఆర్. ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువులు చదివి విద్యలో రాణించాలని రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆయన కోరారు.పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చలం పాండు రంగా రావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ తయారుచేసి జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వేంకటేశ్వర రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చుకోవాలి

మానవ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు





కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ వికాస వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం కోదాడ తేజ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలలో భాగంగా సైన్స్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వికాస వేదిక అధ్యక్షులు సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు చక్కటి సందేశం ఇస్తు, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ ఎలా నేర్చుకోవాలి , సైన్స్ ఉపయోగాలు వాటిని విద్యార్థులు తెలిపారు. చిన్నతనం నుంచే ప్రశ్నించే తత్వం, ప్రతిదానికి కారణాన్ని తెలుసుకునే తత్వం అలవర్చుకోవాలన్నారు .పాఠం విని బయట వాతావరణం లో పరీక్షించుకోవాలి అన్నారు. అనంతరం పిల్లలు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ రమా సోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ మంత్రి ప్రగఢ వేణుగోపాల్ ,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి సంప్రదాయ ప్రతీతిగా సమ్మక్క సారలమ్మ జాతర



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులో కొండల మధ్య కొలువుదీరిన కొంగుబంగారం, గిరిజనుల ఆరాధ్య వన దేవతలైన సమ్మక్క సారలమ్మ జాతర శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఆలయ ప్రాంగణం భక్తులతో పోటెత్తింది. మొక్కుల్లో భాగంగా మాజీ ఉపసర్పంచ్ మందాది పాపయ్య కుమారుడు సందీప్ కు నిలువెత్తు బంగారం సమర్పించారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాల ప్రతీతిగా మహిళా కోలాటాలు ప్రజలను అబ్బుర పరిచాయి. రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ బేబీ డాన్స్ ,మహిళా కోలాటాల పోటీలు భక్తులను ఆకట్టుకున్నాయి .దేవి రెడ్డి బ్రదర్స్ మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నాతాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రెడ్డి, సైదిరెడ్డి, రామ్ రెడ్డి ,సైదమ్మ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండ చూడాలి

డి ఈ మల్లికార్జున్



భువనగిరి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): భువనగిరి టౌన్ ఓఅండ్ఎం సిబ్బంది,మరియు భువనగిరి రూరల్ ఓఅండ్ ఎం సిబ్బంది, మన్నెవరపు తుర్కపల్లి ఓఅండ్ ఎం సిబ్బంది,భోంగిర్ టౌన్ ఏఈ పి.సాయికృష్ణ,రూరల్ ఏఈ ఎస్.వెంకటేశ్వర్లు, బీ.ఈ.బి.ఏ.ఈ, బి.ఇ.బి.ఏ.ఈ లతో విద్యుత్ గులతో డివిజన్ సమీక్షా సమావేశం సదస్సును డీఈ డీఎస్ మలికార్జున్,ఏడీఈ ఆర్.ఆనంద్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ బ్రేక్‌డౌన్‌ల సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే ఎటువంటి కారణం లేకుండ విద్యుత్ సరఫరాను నిలిపివేయరాదని అన్నారు.

# చీదేళ్ల శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఊరేగింపు



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి): మండల పరిదిలోని చీదేళ్ల గ్రామంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ. గోపయ్య స్వాముల జాతర సందర్భంగా శనివారం నుండి ఈనెల 29 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న జాతర కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున సుందరంగా అలంకరించిన ఉత్సవ విగ్రహాలను, ఉత్సవ విగ్రహమూర్తులను, తంగళ్ళపల్లి పాండయ్య ఇంటిలో దేవత మూర్తుల అలంకరణ అనంతరం గ్రామ పురవీధులలో భాజా భజంత్రీలతో కోలాటాలతో చప్పట్లతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ రోజు ఆదివారం గ్రామంలో కోలాటం ప్రభబండ్ల ప్రదర్శన,తంగేళ్లగూడెంలో అమ్మవారి ఊరేగింపు 26న ఊరేగింపుతో గ్రామ పురవీధులలో భాజ భజంత్రీలతో కోలాటాలతో చప్పట్లతో భారీ ఊరేగింపు నిర్వహించనున్నారు. తంగేళ్లగూడెంలో అమ్మవారి ఊరేగింపు 26న తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు. ముకుందాపురంలో దేవతల ఊరేగింపు. చీదేళ్లలో ఆలయం వద్ద నలబోలు కుటుంబం సభ్యుల సహకారంతో అన్నదానం. 28న మెడిసిన మెట్ల శివ ఆధ్వర్యంలో అన్నదానం. రామన్నగూడెంలో ఊరేగింపు 29న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణ మహెూత్సవం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి,మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతా రెడ్డి, దేవాలయ అర్చకులు బాదరబోయిన గోపయ్య, బిజీగ గోపి, దేశగాని రాజీవ్ గాంధీ, దేవాలయ కమిటీ మెంబర్స్, స్టీరింగ్ కమిటీ నెంబర్స్,మాజీ వార్డు నెంబర్స్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు దేవాలయ పునర్నిర్మాణ దాతలు పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అడ్డగూడూరు ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడూరు మండలం హాజీంపేట గ్రామం నుండి అక్రమంగా ఇసుకను తరిలిస్తున్న వ్యక్తి మరియు ట్రాక్టర్ పట్టివేత వివరాల్లోకి వెళ్తే అజింపేట గ్రామానికి చెందిన లింగాల కుమారస్వామి తండ్రి పేరు పిచ్చయ్య అడ్డ గూడూరు మండల పరిధిలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తన యొక్క ట్రాక్టర్ నందు అజింపేటలోని మూసి వాగు నందు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ నాగరాజు అక్కడికి వెళ్లి అతనిని మరియు ట్రాక్టర్ ను పట్టుబడి చేసి అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ను సీజ్ చేయడం జరిగింది.

## గ్రంథాలయం పూర్తిస్థాయి నిర్మాణం కు కృషి

**చిలుకూరులో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయంను పరిశీలిస్తున్న ఎంపీపీ, జడ్పిటిసి**



చిలుకూరు : ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): చిలుకూరు మండల కేంద్రంలో అన్ని హంగులతో నిర్మాణం చేస్తున్న బాపూజీ శాఖ గ్రంథాలయం పూర్తిస్థాయి నిర్మాణం కోసం తమ వంతు కృషి చేస్తామని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబులు అన్నారు. శనివారం చిలుకూరులో గ్రంథాలయమును వారు పరిశీలించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయం రెండో అంతస్తు భవన నిర్మాణం, గ్రంథాలయం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. అలాగే గ్రంథాలయం నిర్మాణంకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ అంబాల వెంకటి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏవో శ్రీనివాస్

మఠంపల్లి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలోని గాయత్రీ ఫెర్టిలైజర్ షాప్ ను శనివారం ఏవో శ్రీనివాస్ అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన పురుగు మందులు, విత్తనాలు, రైతులకు అమ్ముతున్నప్పుడు వాటి బిల్లుల



ను,రిజిస్టర్ నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అదే విధంగా గత రెండు నెలలుగా కొత్తగా యాప్స్ వచ్చిన దాని సందర్భంగా ప్రతి వారములో 10 షాపులు తనిఖీలు చేస్తున్నామని అన్నారు.గత కొంతకాలంగా గవర్నమెంట్ తయారు చేసినటువంటి కొత్త యాప్స్ సందర్భంగా ప్రతి వారము ఆన్లైన్లో వచ్చినటువంటి ప్రతి ఒక్క షాపును కూడా తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**రాజి మార్గమే రాజ మార్గం**

**ప్రధాన న్యాయ మూర్తి జయరాజు**



భువనగిరి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి ): యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు జిల్లా కోర్డినేషన్ కమిటీ సమావేశాన్ని మరియు మార్చి 9వ తేదీ రెండవ శనివారం రోజున నిర్వహిం చనున్న జాతీయ లోక్ అదాలత్ పై సమీక్షా సమావేషాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న న్యాయమూర్తులు,పోలీసు అధికారులతో జిల్లా వ్యాప్తంగా పెండి%శీ%గులో ఉన్న క్రిమినల్ కేసుల విచారణ,ఆయా కేసులలో పోలీసువారు తీసుకోవాల్సిన చర్యలు, వారంట్లు వాటిపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేసారు,కాగా జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు ఇప్పటికి దాదాపుగా,4000 కేసులను గుర్తించినట్లు వీటిలో పోలీసు వారు లోక్ అదాలత్ నోటీసులను,సదరు కేసుల కక్షిదారులకు అందించేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగె ఎక్కువ మొత్తములో కేసులను పరిష్కరించాలని,జిల్లాలో ఆయా కోర్టులలో ముందస్తుగా ప్రి సిట్టింగ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపి పోలీసువారికి తగు సూచనలు చేసారు.

ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతి దేవి,అదనపు సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థదశరథ రామయ్య,యాదాద్రి జిల్లా డి.సి.పి యం.రాజేష్ చంద్ర, భువనగిరి ఎ.సి.రవికిరణ్ రెడ్డి,సబ్ జైలు సూపరిం టెండెంట్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆర్థి కేశవులు

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్తి కేశవులు శుక్రవారం నియమితుల య్యారు.రాంరెడ్డి దామోదర్ రెడ్డికి మంచి అనుచరునిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు కు మంచి సలహాదారునిగా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించిన ఆర్తి కేశవులు ను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గా నియమితులవడంతో ధూపహాడ్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతు కూలీలు, అర్థి కేశవులు ను ఘనంగా అభినందించినారు.



## ఫర్టిలైజర్ దుకాణదారులతో సమావేశం నిర్వహించిన ఏవో శ్రీనివాస్



మఠంపల్లి ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం మండలంలోని అన్ని ఫర్టిలైజర్ షాప్ యజమానులతో ఏవో శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పురుగు మందులు బిల్లులు అధిక ధరకు అమ్మకుండా మరియు రిజిస్టర్ మెయింటెనెన్స్,నకిలీ మందులు అమ్మకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఇప్పుడు శాఖలో జరుగుతున్నటువంటి కొత్త విషయాలు గురించి తెలియజేశారు ఇప్పుడు కొత్తగా వచ్చినటువంటి యాప్స్ గురించి పూర్తిగా గురించి దాన్ని అప్డేట్ చేసుకోవాల్సింది కోరినారు.

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



హాలియా,ఫిబ్రవరి(ప్రజా జ్యోతి) : అనుముల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జటావత్ చంద్రుడు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులుగా,అధికారులుగా, పరిపాలకులుగా స్వపరిపాలన దినోత్సవంలో వివిధ హెూదాల్లో ఎలాగైతే వ్యవహరించారో అదేవిధంగా నిజజీవితంలో కూడా చేరుకోవాలని కోరారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా తోకల గంగోత్రి, ఎమ్మెల్యేగా అల్లి రోహిత్, ఎమ్మెల్సీగా చినాల శ్రావ్య,కలెక్టర్ గా అందుగుల అక్షయ,డీఈవోగా బ్యాల,మండల విద్యాధికారిగా పాల్వాయి పూజిత,కాంప్లెక్స్ హెచ్ఎం గా జశ్వంత్, ప్రధానోపాధ్యాయులుగా టి.బిందుశ్రీ విద్యార్థిని విద్యార్థులు అధికారులుగా ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోక్యానాథ్, నిమ్మల నిర్మల దేవి,మన్నెం వెంకటేశ్వర్లు,మంచి కంటి మధుసూధన్,కంచర్ల రజిత,కట్టెబోయిన సౌజన్య, తూటిపల్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సహాయం

మునుగోడు ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి): మృతుని కుటుంబానికి సహాయం అందించిన 2005-2006సం,10వ తరగతి పూర్వ విద్యార్థులు. మునుగోడు మండల కేంద్రం లో ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతి చెందిన గడ్డం యాదగిరి కుటుంబం పరిస్థితిని గమనించి ఆయన కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో దుబ్బ పురుషోత్తం, మిరియాల రవి,దండు పరశురాం,పందుల సూరన్న,తొలకొప్పుల గణేష్ పాల్గొన్నారు.



# గాంధీజీ పాఠశాలలో మూడవ వార్షికోత్సవ సంబరాలు

**అలరించిన జబర్దస్త్ టీం**

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**





నాంపల్లి,ఫిబ్రవరి,24(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం మూడవ వార్షికోత్సవ సంబరాలు గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరైనారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో పాఠశాల ఫీజులు అందజేస్తామని అన్నారు. గాంధీజీ పాఠశాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఫీజులు కట్టలేని విద్యార్థుల యొక్క చిరునామా మాకు పంపించండి, మేము అండగా ఉంటామని అన్నారు. గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడీ శ్రీనివాసులు చేసే మంచి పనిలో నా పూర్తి సహకారం తప్పక ఉంటుందని అన్నారు.తను ఒక రకమైన ఆలోచన విధానం గల వ్యక్తినని అన్నారు. శాసనసభ్యులుగా 2018లో ఉన్న తమ ప్రభుత్వం అధికారంలో లేనందున,బెల్ట్ షాపులు నిషేధించలేకపోయామని అన్నారు. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే బెల్ట్ షాపులు కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సహకారంతో గ్రామీణ ప్రాంతాలలో నిషేధించామని అన్నారు. బెల్ట్ షాపు నిషేధించడం ప్రధాన కారణం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తుండడంతో నేటి యువత మద్యానికి బానిసలుగా తయారై పక్కదారి పడుతుందని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. హైదరాబాదు నుంచి విచ్చేసిన జబర్దస్త్ టీం విద్యార్థులను, తల్లిదండ్రులను, స్థానికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి సభ్యులు ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపీపీ పానగంటి రజిని వెంకన్న గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి ,మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ మండల నాయకులు పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరాజు రెడ్డి, గజ్జల శివారెడ్డి, కత్తి రవీందర్ రెడ్డి, నాంపల్లి మండలం ప్రజా పరిషత్ అధికారి స్వర్ణకుమారి, మండల విద్యాధికారి గురువారావు, తహసీల్దార్ దేవసింగ్, ట్రస్మా రాష్ట్ర నాయకులు పన్నాల ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎస్సై బి.లచ్చిరెడ్డి, పాఠశాల డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ బంధనాదం సురేష్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వెల్లంల గ్రామ సమీపంలోని హెచ్పి పెట్రోల్ బంక్ దగ్గర ఉన్న పరిశీలిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య



నార్కట్ పల్లి ఫిబ్రవరి 24( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న మూల మలుపుల వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, గత 15 రోజులలో ఆరు ప్రమాణాలు జరిగిన తీరును కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య జిల్లా ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిరుమర్తి ధర్మయ్య, కాంగ్రెస్ నాయకులు బుడిగే స్వామి, మేడి వెంకన్న, వెల్లంల నర్సిరెడ్డి, సోమనబోయిన మహేష్, పొట్ట పంగి స్వామి, సోమనబోయిన నాగరాజు, విశ్వనాథుల గణేష్. సోమన బోయిన యాదగిరి, బింగి సాయిరాం, మేడి రామారావు, చిరుమర్తి ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు.



## కంప్యూటర్ లో పరిజ్ఞానం పొంది ఉద్యోగాలు సాధించాలి

**ప్రిన్సిపాల్ ప్రభాకర్ గౌడ్**

భువనగిరి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): శ్రీ నవభారత్ డిగ్రీ %ఎ% పి.జి కళాశాల పహాడినగర్ భువనగిరి లో శనివారం టెక్స్ అకాడమీ బి.ఎస్.సి, బి.కామ్, బి.బి.ఎవిద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి అర్హులు గల విద్యార్థుల కోసం ఆన్లైన్ ద్వారా పోటీ పరీక్షను నిర్వహించింది.డిగ్రీ చదువుతున్న ఆరే రితీష్, గోపబోయిన వంశీ,అందెల కార్తీక్,కట్టెకోల పూజ ఎంపికైనందుకు శ్రీ నవభారత్ డిగ్రీ పి.జి కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇలాంటి ఉచిత కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల సంకేతిక వికాసానికై ఖచ్చితంగా సహాయప డతాయన్నారు. కోర్సులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు,ఉద్యోగాలు కల్పిస్తామని,టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీల్లో ఉద్యోగులుగా ప్రవేశాలు కల్పిస్తామని మోహన్ దాస్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ తెలిపారు.కళాశాల వైస్-ప్రిన్సిపాల్ గుర్రాల యెల్లేష్ ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలిపారు.ఉచిత కోర్సులు, ఉద్యోగాలకు ఎంపికైనందుకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.విద్యార్థులకు కోర్సులు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న టెక్స్,యాజ మాన్యానికి ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ తుంగతుర్తి సంతోష్కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నో విజయాలు సాధించ వచ్చున్నారు.ఈ కార్యక్రమంలో, అధ్యాపకులు కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



## వేసవి సమీపిస్తుంది మంచినీటి ఎద్దడిని నివారించాలి

**నెమ్మాది వెంకటేశ్వర్లు**

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): రానున్న వేసవినీ దృష్టిలో ఉంచుకుని మంచి నీటి ఎద్దడి నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ఈ సవంత్సరంలో తీవ్రమైన ఎండలు ఉండబోతున్నాయి అని సంభిధిత అధికారులే ముందస్తు హెచ్చరికలు చేస్తున్నారని కానీ నీటిఎద్దడి కి తీసుకుంటున్న చర్యలు ఏమిటో ఇప్పటివరకు ప్రభుత్వం నుండీ ఏలాంటి ప్రకటనలు రాకపోవడం శోచనీయం అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కరువు కాటకాలు,నీటి ఎద్దడికి ప్రత్యేక నిధులు కేటాయింపులు చేయకపోతే ఎలాగని అయన ప్రశ్నించారు.సూర్యాపేట జిల్లాలోని పెన్ పహాడ్ మండలం లో ఇప్పటికే కొన్ని గిరిజన ప్రాంతాల్లో మంచి నీళ్ళకొరకు వ్యవసాయ బోరు బావులు దగ్గర నీళ్ళ కోసం బారులు తీరుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.గత తెలంగాణ బి ఆర్ ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ కొరకు వేల కోట్ల రూపాయలు కేటాయించారని దానిపై వందలాది మంది కార్మికులు పని చేస్తున్నపటికి మిర్యాలగూడెం అవంతిపురం ప్రాంతంలో నిత్యం పైపులు లీకేజీల పరిస్థితి ఉందన్నారు. దీంతో మరమత్తులు కొరకు రోజుల తరబడి మరమత్తులు నోచుకోక పోవడంతో మున్సిపాలిటిల ల్లో ఉన్న స్లమ్ ఏరియాలో పేద వర్గాలు తీవ్రమైన ఇబ్బందులూ ఎదుర్కుంటున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు.సూర్యాపేట పట్టణంలో నిత్యం మంచినీటి సరఫరా లో ఎదోరకంగా అంతరాయం కలుగుతుంది అనీ ఆన్నారు.అట్లాగే దోసపాడు, మోతే మండలం నుండి వచ్చే మిషన్ భగీరథ నీటి సరఫరా కు నీటి నిల్వలు లేక పోవడం వల్ల మోతే మండలం లో మిషన్ భగీరథ నీటిసరఫరా చాలాకాలం నుండి గ్రామీణ ప్రాంతాల ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారనీ తెలిపారు.కాబట్టి సూర్యాపేట జిల్లాకలెక్టర్ నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలనీ నెమ్మాది కోరారు.

## కృష్ణవేణిలో ఘనంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్

హాలియా,ఫిబ్రవరి24(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ లో విడ్కోల్ డే సెలబ్రేషన్స్ శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు క్రమ శిక్షణ పట్టుదలతో చదివి ఉత్తమ పలితాలు సాధించి లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ




విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ప్రతిభను కనబరిచి తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సతీష్ రెడ్డి,ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్రెల దొంగల అరెస్ట్




నార్కట్ పల్లి పిబ్రవరి 24(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కట్పల్లి మండల కేంద్రంలో గతవారం గొర్రెలను దొంగిలించిన దొంగలను అరెస్టు చేయడం జరిగింది. నార్కట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులో గల గ్రీన్ సిటీ వెంచర్ పక్కన ఉన్న రేగట్ట భూపాల్ రెడ్డి యొక్క గొర్రెల షెడ్డు నుండి 11 లక్షల విలువగల 110 గొర్రెలను నిందితులు హైదరాబాద్ ఎల్బీనగర్ కు చెందిన పవన్ కళ్యాణ్, బాలాపూర్ కి చెందిన సయ్యద్ అజీమ్ లు ఫిబ్రవరి 15 వ తేది రోజు రాత్రి 12 గం.ల సమయంలో రెండు డీసీఎంలలో గొర్రెలను తీసుకొని పోయి హైదరాబాదులోని షరీఫ్ నగర్ లో దాచి ఉంచారు. కేసు నమోదు చేసుకున్న నార్కట్పల్లి పోలీసులు ఎస్సై అంతిరెడ్డి అధ్వర్యంలో దర్యాప్తు చేసి నిందితులను పట్టుకొని 110 గొర్రెలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇద్దరు నేరస్తులను రిమాండ్ నిమిత్తం నల్లగొండ కోర్టులో హాజరు పరచనున్నట్టు ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.



## ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్**

భువనగిరి,ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): యాదాద్రి, జిల్లాలో ఈనెల 28 నుండి వచ్చే మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించబడే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని,30పరీక్షా కేంద్రాల ద్వారా మెదటి, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 12,559,మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం,12.00 గంటల వరకు పరీక్ష నిర్వహిం చబడుతుందని,ఉదయం 9 తరువాత విద్యార్థులను పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించబడరని,పరీక్ష వ్రాసే విద్యార్థినీ విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.పరీక్షల,నిర్వహణకు ఛీఫ్ సూపరింటెండెట్లు, డిపార్టు మెంటల్ ఆఫీసర్స్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్,30 పరీక్షా కేంద్రాలకు గాను30 సిట్టింగ్ స్క్వాడ్స్,ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పకడ్బందీ పరీక్షల నిర్వహణ గాను సంబంధిత శాఖల అధికా రులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని,అందరి సమన్వయ సహకారంతో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా, పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

హాలియా,ఫిబ్రవరి24 (ప్రజా జ్యోతి) : నేడు నాగార్జున సాగర్ హిల్ కాలనీలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ నియోజకవర్గ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయాలని నియోజకవర్గ నాయకులు సపావత్ పాండు నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారులను ఏకం చేసి రెండున్నర దశాబ్దాల క్రితం రాయలసీమ,కర్ణాటక,తెలంగాణ ప్రాంతాల్లో సంచరించి సుస్థిర సమాజం కోసం శ్రీసంత్



సేవాలాల్ కృషి చేశారని అన్నారు.బంజారుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 1939 ఫిబ్రవరి 15 న రమావత్ బీమా నాయక్,దర్మి బాయ్ పుణ్య దంపతులకు జన్మించిన సేవాలాల్ తన 12వ ఏటా అమ్మవారికి భక్తునిగా మారి ఆధ్యాత్మిక భక్తి భావనతో బంజారాలను ఏకం చేశారని ఆయన తెలిపారు.శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ తండావాసులందరికీ ఆరాధనీయుడు అని అన్నారు.నేడు నాగార్జున సాగర్ హిల్ కాలనీలో నిర్వహించే కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని గిరిజనులు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కోనేటిపురం కొండపై వెలసిన తిరుమలనాథస్వామి

**ఘనంగా తిరుమల నాథుని కళ్యాణం**






నిడమనూరు,ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి): ఈ ఆలయానికి ఒక విశేషం ఏంటంటే ఒకసారి వెంకన్న స్వామిని దర్శించినవారు తప్పకుండ మళ్ళీ పదే పదే వెళ్తారని చెబుతుంటారు. అయితే కలియుగ భగవానుడు శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుమల నాథ స్వామి గా ఇక్కడ ఎలా వెలిసాడు? ఈ ఆలయానికి గల స్తలపురాణం ఏంటి? ఈ ఆలయ విశేషాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం... నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర, తిరుమల గిరి సాగర్ మండలాల సరిహద్దు లోని కుంకుడు చెట్టు తండ మరియు కోనేటి పురం లోని తిరుమలయ్య గట్టుమీద వెలసిన తిరుమల నాథ స్వామి పెద్దవూర నుంచి 10 మీటర్లదూరంలో నాగార్జున సాగర్, హాలియా ప్రధాన రహదారి ప్రక్కన కుంకుడు చెట్టు తండా సమీపంలోని కోనేటి పురం శివారులో కొలువెవున్నారు. ఈ గ్రామం నందు పురాతన క్షేత్రంగా పిలువబడే శ్రీ తిరుమల నాథ స్వామి వారి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. శనివారం తిరుమల నాథుని కళ్యాణం మహా ఘనంగా నిర్వహించారు.

**ఆలయ స్థల పురాణం..**

ఆయన స్థల పురాణానికి వస్తే, ద్వాపరయుగంలో కీకారణ్యంగా ఉన్న ఈ ప్రాంతంలో మోక్షం కోరి ఇద్దరు మునులు కోనేటిపురంలోని గట్టు ప్రాంతం సేదతీరుటకు గాను చెట్టుకింద కూర్చున్నారు. నలుగు దొంగలు అక్కడ కూర్చున్న మునులవద్దకు వెళ్లి వరివద్ద వున్న కమండలం, రుద్రాక్షలు, కొంత పైకం తీసుకొని కొద్దిదూరం వెళ్లాక ఆ దొంగలకు కళ్ళు కనిపించక దారితెలవక అర్ధనాదాలు చేశారు. తప్పును తెలుసుకుని వారు దోచిన వస్తువులు తిరిగి ఇచ్చి వెళ్లారు. ఆమునులుఅక్కడి నుంచి వెళ్ళిపోతుండగా కూర్చున్న చెట్టు కిందికి వంగి వారికీ అడ్డుగా మారింది. విష్ణు మూర్తిని ప్రసన్నం చేసుకోగా వారికీ దారి కనిపించింది. ఈరెండు సంఘటనల తో అక్కడ విష్ణుమూర్తి వెలిసినట్లు కథనం.మరో కథనం ప్రకారం గరుడాద్రి అనే పర్వత రాజు మునులు చేసిన తపస్సుకి మెచ్చి స్వామివారు ఇక్కడ వెలిశారు.పర్వతరాజు ఒక రోజు రాత్రి విశ్రాంతి నిమిత్తం ఈ ప్రాంతానికి వస్తానని,చెప్పడం తో ఉపమాక పేరుతో పూజలు తపస్సు, దాన, పుణ్యదిక కర్మలు ఫలప్రదాయం వంటివి ఆచరించారు. అక్కడికి వచ్చి వారికీ వెళ్లినట్లు స్థలపురాణం చెబుతుంది.అప్పటినుంచి కోనేటి పురం ఎంతో పవిత్రమైనదని తిరుమలలోని పాపనాశంతో తిరుమల నాథ స్వామి సమానమని పురాణాలు చెబుతున్నాయని ఆలయ ఛైర్మెన్ బుర్రి రాంరెడ్డి తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నాగారం ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని పనిగిరి గ్రామంలోని ఆనంద్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నాగారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య కూతురు వివాహ మహొూత్సవానికి హాజరై శనివారం నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్. ఈ కార్యక్రమంలో ఫణిగిరి గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి. జిల్లా నాయకుడు పానగంటి నరసింహారెడ్డి. మాజీ ఎంపీటీసీ నాతి పద్మ వీరమల్లు గౌడ్. వల్లాల రాములు. మండల కాంగ్రెస్ నాయకులు. వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నాగారం ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి: నాగారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్న గౌడ్ నూతన వాహనాన్ని శనివారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థి విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించాలి



నాగారం ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి. విద్యార్థి వార్షికోత్సవ విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యలమకంటి సోమన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని వర్ధమానుకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల తేజ సహకారంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని, విద్యాభివద్ది కోసం దాతలు అందించే స్టడీ మెటిరియల్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లీదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ యనాల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు వల్లాల భానుప్రకాశ్, జక్కలి నరేష్, బుర్ర సోమేష్, గంట నవీన్, ఉయ్యాల కర్ణాకర్, గంట మహేందర్, బుర్ర నరేష్, హరీష్, శ్రీకాంత్, గుడ్డేటి సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్య తీర్చాలి

**:-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు**



మునగాల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): సాగర్ ఎడమ కాలువకు నీటిని వదిలి లిఫ్టుల క్రింద ఉన్న చెరువులను, కుంటలను నింపి రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఈ సంవత్సరం వేసవి ప్రారంభంలోని ఎండలు తీవ్రంగా మండి పోతున్నాయని దీంతో ఇప్పటికే బోర్లు, బావులో భూగర్భ జలాలు ఇంకిపోయి అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో గ్రామాలలో మంచినీటి కొరత తీవ్రంగా ఏర్పడిందన్నారు .ఈ సమస్య పరిష్కారం కావాలంటేరాష్ట్ర ప్రభుత్వంవెంటనే సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని వదలని కోరారు. ఈ విషయమైతక్షణమే రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని సాగర్ ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేసి లిఫ్ట్ ల క్రింద ఉన్న చెరువులు, కుంటలను నింపాలని కోరారు.

## తన సంతకం ఫోర్జరీ చేశారు... పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు... కేసు నమోదు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 24, ( ప్రజా జ్యోతి ): తన సంతకం ఫోర్జరీ చేసి ఇంటి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చారంటూ మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ కార్యదర్శి సోమిడి గాయత్రి శనివారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం అవంతిపురం గ్రామానికి చెందిన తురక పెద్దిరాజు తన భూమిగా పేర్కొంటూ జెల్లీ పుష్ప అనే మహిళకు ఆరు లక్షలకు విక్రయించాడని,అట్టి భూమిని పక్కగా రిజిస్ట్రేషన్ చేయించేందుకు అనుకూలంగా గ్రామ పంచాయతీ నుంచి ధ్రువీకరణ పత్రాలు ఇప్పిస్తానంటూ మభ్యపెట్టి వారి వద్ద 60 వేలు తీసుకొని, తన సంతకం, గ్రామపంచాయతీ ముద్రత కూడిన ధ్రువీకరణ పత్రాలు వారికి అప్పగించారని తెలిపారు. ఆ ధ్రువీకరణ పత్రాలతో గ్రామపంచాయతీ ఆన్లైన్ రికార్డులు ఎక్కించేందుకు గ్రామపంచాయతీ కార్యాలయంకు రాగా, అట్టి ధ్రువీకరణ పత్రాలు తాను ఇవ్వలేదంటూ పరిశీలించడంతో తన సంతకం ఫోర్జరీ అయినట్లు గుర్తించానని తెలిపారు. ఈ విషయంపై పుష్పను గట్టిగా నిలదీయడంతో తనక ధ్రువీకరణ పత్రాలు తురక రాజు అందజేశాడంటూ రాతపూర్వకంగా ఇచ్చిందని తెలిపారు. తన ఫోర్జరీ సంతకం, గ్రామపంచాయతీ నకిలీ ముద్రలతో ధ్రువీకరణ పత్రాలు అందజేసిన తురక రాజు అనే వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సతీష్ వర్మ తెలిపారు.

# ధరణీ ప్లేస్‌లో కొత్త పోర్టల్ ...భూమాత...

**భూ సమస్యల పరిష్కారానికి కమిటీ కీలక ప్రతిపాదనలు**

నిడమనూరు,ఫిబ్రవరి 24(ప్రజాజ్యోతి):త్వరలోనే ధరణి పోర్టల్ స్థానంలో భూమాత రానున్నది. ఐతే భూ పరిపాలనకు ఇప్పుడు అమలువుతున్న ఆర్వోఆర్ యాక్ట్‌కి అనేక సవరణలు చేసే బదులుగా సమగ్ర, సత్వర, మేలైన సేవలందించేందుకు కొత్త చట్టాన్ని రూపొందించనున్నారు. ఈ మేరకు ధరణి కమిటీ ప్రభుత్వానికి సూచనలు చేయనున్నది. శనివారం సీఎం రేవంత్ రెడ్డితో ధరణి కమిటీ భేటీ కానుంది. ఉదయం 11.30 గంటలకు సచివాలయంలో భేటీ అయిన తర్వాత తుది నిర్ణయాన్ని తీసుకోనున్నారు.ఇప్పటికే రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులతో కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. ధరణి పోర్టల్ సృష్టించిన సమస్యలపై సమగ్ర అధ్యయనం చేసింది. శాఖల మధ్య సమన్వయలోపంతో తలెత్తిన వివాదాలు అనేకం దర్శనమిచ్చాయి. రైతుబంధు సొమ్ములు రూ.వేల కోట్లు వృథా అవుతున్నట్లు గుర్తించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రెవెన్యూ, అటవీ శాఖల మధ్య అగాధమే కనిపించింది.

ఇక వక్ఫ్, ఎండోమెంట్ లెక్కలకు, రెవెన్యూ డేటాకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. లక్షల ఎకరాల తేడా ఉన్నది. ఆఖరికి టీఎస్ఐఐసీకి అప్పగించిన భూముల్లోనూ 30 వేల ఎకరాలు రికార్డుల్లో అదృశ్యమైంది. ఇక పీవోబీ జాబితాపై లక్షల్లో దరఖాస్తులు అందాయి. వీటన్నింటిని కలిపి ధరణి కమిటీ ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వనుంది. ఐతే ఆర్వోఆర్ యాక్ట్ 2020కి సవరణల లిస్టు పెద్దగా ఉంది.

ప్రతి అంశంలోనూ మార్పులు అనివార్యమయ్యాయి. ఇన్నేసి సవరణలతో యాక్ట్ గందరగోళంగా మారే చాన్స్ లేకపోలేదు. అందుకే కొత్త ఆర్వోఆర్ యాక్ట్‌ని ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లుగా రూపొందిస్తే రైతులకు సత్వర న్యాయం అందించే వీలుందని ధరణి కమిటీ సభ్యుడొకరు అభిప్రాయపడ్డారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్, మంత్రి పొంగులేటితోనూ చర్చించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే పొంగులేటితో ఓ దఫా చర్చలు పూర్తైనట్లు తెలుస్తోంది.




**భూమాత ముందే క్లియరెన్స్**

ధరణి పోర్టల్ సృష్టించిన సమస్యలను లక్షల్లోనే పరిష్కరించారు. ఐతే ఇంకనూ 2.36 లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. అలాగే భూ రికార్డుల ప్రక్షాళన టైంలో పార్టు బి లోనూ నమోదు చేశారు. భూమాత వెబ్ పోర్టల్‌ని అమల్లోకి తీసుకొచ్చే ముందే వీటిని క్లియర్ చేయాలని కమిటీ అధికారులకు సూచించింది. కమిటీ సిఫారసులు రాలేదంటూ కొన్ని జిల్లాల్లో పరిష్కారించకుండా దాటవేత ధోరణిని అవలంభిస్తున్నారు.కొన్నేమో కలెక్టర్ల నుంచి అప్రూవ్ చేసినా సీసీఎల్ఏలో ఏ ఉద్దేశ్యంతో పెండింగులో ఉన్నాయో ఉన్నతాధికారులకు అర్థం కావడం లేదు. ఇప్పటికీ ఈ పెండింగు దరఖాస్తుల్లో జాప్యం అంశాన్ని మంత్రి పొంగులేటితో 2 రోజుల క్రితమే ధరణి కమిటీ చర్చించింది. అందుకే కమిటీ సిఫారసుల అమలుకు ముందే అన్నింటినీ పరిష్కరించేందుకు మార్గదర్శకాలు ఇవ్వాలని కమిటీ ప్రభుత్వాన్ని కోరనున్నట్లు సమాచారం.

**ఈజీగా భూమాత ఆపరేటింగ్**

ధరణి పోర్టల్‌లో 33 మాడ్యూళ్లు ఉన్నాయి. ఏ సమస్యలకు ఎలా అప్లయ్ చేసుకోవాలో సామాన్యులకు తెలియదు. ఆఖరికి మీ సేవా కేంద్రాల వారికీ తెలియదు. అన్నింటి కంటే 33 మాడ్యూళ్లల్లో ఏ దరఖాస్తును ఎలా పరిష్కరించాలన్న మార్గదర్శకాలేవీ రూపొందించలేదు. సీసీఎల్ఏ నుంచి కలెక్టర్లకు అందలేదు. కలెక్టర్ నుంచి తాసిల్దార్కు రాలేదు. దాంతో చాలా వరకు పెండింగులో ఉన్నాయి. నేచర్ ఆఫ్ ల్యాండ్, క్లాసిఫికేషన్ చేంజ్ వంటి విషయాల్లో చాలా తప్పులు జరిగాయి.

ఇకపై ఇలాంటి గందరగోళమేదీ లేకుండా రైతు తన పాసుబుక్ అప్‌లోడ్ చేసిన సమస్యను చెప్పేలా ఈజీగా భూమాతను రూపొందించాలని ధరణి కమిటీ రికమండ్ చేస్తున్నది. ఏ సమస్యకైనా మాడ్యూల్ ఒక్కటే. అప్లికేషన్‌లో సమస్యను పొందుపర్చడాన్ని బట్టి అధికారులు నిర్ణయం తీసుకోవాలన్నారు. సమస్య ఏమిటి? అది ఏ స్థాయి అధికారి చేయాలి? ఇంకేం పత్రాలు కావాలి? ఇవన్నీ అప్లై చేశాకే తాహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ నిర్ణయించాలి. ఒక మాడ్యూల్‌కి బదులుగా మరో దాంట్లో అప్లై చేశారంటూ ఫైల్ రిజెక్ట్ చేయడం ద్వారా బాధితుడికి ఆర్థిక భారం, పైగా సమయం వృథా అవుతుంది.

**కమిటీ ప్రతిపాదనలు :**

–ఎండోమెంట్, వక్ఫ్ ఆస్తులపై క్లారిటీ రావాలి. ఆ శాఖల్లో ట్రిబ్యునల్స్ లేకుండా జారీ చేసిన ఎన్వోసీలపై విచారణ జరగాలి.

– సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తోన్న గెజిట్ నోటిఫికేషన్లపై సమీక్ష జరగాలి.

– ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ల్యాండ్ పార్శిళ్లకు జియోట్యాగింగ్ చేయాలి.

– ఫారెస్ట్ ల్యాండ్ వివరాలపై అటవీ శాఖ లెక్కలకు, రెవెన్యూ శాఖ డేటా మధ్య తేడా నియంత్రణకు అవసరమైన చర్యలుండాలి.

– గెజిట్ నోటిఫికేషన్ ద్వారా సూచించిన భూములను ధరణి పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. కానీ, డీమ్డ్ ఫారెస్టు పేరిట అటవీ శాఖ గుర్తించిన భూములపై పేచీ ఉంది. ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయకుండానే డీమ్డ్ ఫారెస్టు పేరిట లెక్కలు రాసుకున్నారు.

– ప్రభుత్వ, పట్టా భూములకు, ఫారెస్టు ల్యాండ్‌ల సరిహద్దు వివాదాలు, విస్తీర్ణంలో తేడాలు ఉన్నాయి. జాయింట్ సర్వే వెంటనే మొదలు పెట్టాలి.

– ధరణి, ఐజీఆర్ఎస్ పోర్టల్స్‌లో నిషేదిత భూముల జాబితా వేర్వేరుగా ఉన్నాయి. అవి ఒకటిగా ఉండేటట్లుగా రూపొందించాలి. దానికి అవసరమైన చర్యలు చేపట్టాలి.

– డాక్యుమెంట్‌లో ఏదైనా పొరపాటు జరిగితే సవరించే మెకానిజం ధరణి పోర్టల్‌లో లేదు. లింక్ డాక్యుమెంట్ల ఆప్షన్ లేదు. ల్యాండ్ హిస్టరీ ఉండాలి. ఎవరి నుంచి ఎవరు కొనుగోలు చేశారన్న వివరాలు రిజిస్ట్రేషన్‌లో ఉండేటట్లు చర్యలు చేపట్టాలి.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు**

చిలుకూరు : ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు వేషధారణ వేసి పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల్లో తీవ్రమైన నీటి సమస్య

**పనిచేయని బోర్లను సరి చేస్తున్న సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శి....**



నేరేడుచర్ల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ): ఎండలు తీవ్రతరం కావడంతో భూగర్భ జలాల స్థాయి తగ్గడం వల్ల గ్రామాల్లో ఉండే బోర్లలో సరిగా నీరు లేక గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అయితే నేరేడుచర్ల మండలం సోమవారం గ్రామంలో ఉన్న నీటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్న కారణంగా సమస్య పరిష్కార దిశగా పంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఉన్న బోర్లపై దృష్టి సారించారు అందులో ఎన్ని బోర్లు పనిచేస్తున్నాయి ఎన్ని పనిచేయడం లేదు అని సిబ్బందిని అడిగి తెలుసుకుని పనిచేయని బోర్లను సిబ్బందితో కలిసి సరి చేయించి గ్రామంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించ గలిగారు కార్యదర్శి మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్న వేళ నీటి సమస్య ఉన్నప్పటికీ గ్రామంలో ఎక్కడా కూడా నీటి కొరత లేకుండా వెంటనే సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

## తెప్పలమడుగు గ్రామ శివాలయానికి విరాళం అందజేత

**ముందు ముందు శివాలయానికి కావలసిన ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చిన బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ బూసిరెడ్డి పాండురంగారెడ్డి**



పెద్దవూర ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని తెప్పలమడుగు గ్రామపంచాయతీలోని గ్రామ శివాలయానికి గ్రామస్తులందరూ బూసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసిరెడ్డి,పాండురంగారెడ్డి దగ్గరకు వెళ్లి విరాళం అడగగా ఈరోజు సాయంత్రం 8:45 నిమిషాలకి తెప్పలమడుగు గ్రామానికి వచ్చి శివాలయాన్ని గుడిని పరిశీలించి తమ వంతు సహాయంగా50,116 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది ముందు ముందుగా శివాలయానికి కావలసిన ఆర్థిక సాయం అందిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలోఎర్రవెల్లి దిలీప్ రెడ్డి, శ్రీనివాస్, తెప్పలమడుగు శివాలయ గుడి చైర్మన్, పి శంకర్ యాదవ్, గుడి వైస్ చైర్మన్, పి,రామలింగయ్య యాదవ్, మాజీ సర్పంచ్, చమల సువర్ణ విజయభాస్కర్ రెడ్డి,పి,శంకర్,వై, యాదయ్య, కె, రాజశేఖర్, డి, సైదులు, పి, రవి, పి, రామకృష్ణ,కె, జగ్గయ్య, కె, సైదులు,ఇ, ఆర్య, గ్రామ మాలలు వేసిన స్వాములందరూ,గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాదరి కిషోర్ కుమార్

నాగారం ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని పనిగిరి గ్రామంలోని ఆనంద్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నాగారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య కూతురు వివాహ మహోత్సవానికి హాజరై శనివారం నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ముఖ్య నాయకులు. మండల నాయకులు. బిఆర్ఎస్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆరూరి నర్సింహా నృత్తి పట్ల సంతాపం

చిట్యాల పిబ్రవరి 24(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య మామ అరూరి నర్సింహా ( 100) మరణం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు తీవ్ర సంతాపం తెలిపారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో శనివారం నాడు నర్సింహా మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద సంవత్సరాల నర్సింహా గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య మామ, అరూరి స్వామి తండ్రి కావటమే కాకుండా సిపిఎం సానుభూతి పరుడిగా చాలా కాలం పనిచేశారని అన్నారు.నర్సింహా కు



ముగ్గురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.నర్సింహా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు లడే రాములు, గ్రామ శాఖ కార్యదర్శి లడే శ్రీను,పేర్వరం రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన రాగం భవ్య శ్రీ



మిర్యాలగూడ, ఫిబ్రవరి 24, ( ప్రజా జ్యోతి ): జాతీయ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని రాగం భవ్యశ్రీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ విజయ్ కుమారి శనివారం తెలిపారు.స్థానికంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి10,11 తారీకులలో హైదరాబాద్ లోని ఏఎస్ రావు నగర్, మారుతి గ్రౌండ్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన భవ్యశ్రీ మార్చి పదవ తారీకు నుండి 14 వ తారీకు వరకు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే జాతీయస్థాయి పోటీలకు రాష్ట్ర జట్టు తరపున పాల్గొననున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా భవ్య శ్రీ ని, క్రీడల్లో మంచి ప్రోత్సహించే పాఠశాల పి.డి.శ్రీనివాస్ రెడ్డి లను అధ్యాపక బృందం అభినందించారు. మరింత ప్రతిభతో ముందు ముందు భవ్యశ్రీ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు.

## అన్నమయ్య భజన బృందంకు ప్రథమ బహుమతి



హుజూర్ నగర్, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): ఇటీవల గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో శ్రీ అరవింద మాతా ధ్యాన మందిరం 52వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఖమ్మం ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి భజన పోటీలలో హుజూర్ నగర్ శ్రీ అన్నమయ్య భజన బృందం కు ప్రథమ బహుమతి వచ్చిన సందర్భంగా నియోజకవర్గ రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం, జానపద కళాకారుల సంక్షేమ సంఘం తరపున శనివారం స్థానిక కనకదుర్గమ్మ వారి దేవాలయం నందు భజన మండలి గౌరవ అధ్యక్షులు గుండా సుశీలమ్మ భద్రయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ మాట్లాడుతూ అంతరించిపోతున్న సనాతన సాంప్రదాయ హిందూ ధర్మాన్ని కాపాడుతూ ఎందరో భజన కళాకారులను తయారుచేసిన గుండా సుశీలమ్మ భద్రయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య భజన వ్యవస్థాపక అధ్యక్షులు బాచిమంచి కొండయ్య అనంతలక్ష్మి దంపతులు, ప్రధాన గాయకుడు చప్పిడి బిక్షం, కన్వీనర్ ఆకుల రాము రజిని, వెన్న పద్మ, దామెర అనంతలక్ష్మి , సరస్వతీ, సత్యవతి, శ్రావణి, ఆండాలు, సుబ్బమ్మ, జొన్నలగడ్డ గోవిందు, భద్రాచలం శ్రీను, చిన్ని తదితర కళాకారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో వ్యక్తిగత ఇష్టా రాజ్యాలు ఉండవు..

**గ్రామ శాఖ మార్పులు ఇప్పట్లో లేవు..**
**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సూచనతో మండల పార్టీ నడుస్తుంది..**
**మునగాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు (కొప్పుల జైపాల్ రెడ్డి)**

మునగాల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రేపాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల విషయంలో కొంతమంది కార్యకర్తలను ప్రోత్సహించి నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని మండల పార్టీ దృష్టికి రావడంతో పార్టీ క్యాడర్ లో గందరగోళం జరుగుతుందని ఇలాంటి విషయాలను మండల పార్టీ ఖండిస్తుందని తమకు తెలవకుండా ఇష్టారాజ్యంగా గ్రామ శాఖలు ఎన్నుకుంటే తగిన చర్యలు తీసుకుంటామని తెలియపరిచారు. అలాగే రేపాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా వరికెల రమేష్ కి పూర్తి బాధ్యతలు మండల పార్టీ సూచించిందని ఎవరైనా మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బచపన్ స్కూల్‌లో ఘనంగా 9వ వార్షికోత్సవ వేడుకలు



మిర్యాలగూడ,ఫిబ్రవరి 24, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డులో గల బచ్పన్ అకడమిక్ హైట్స్ స్కూల్ లో9వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్ )ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎవరైనా ముగ్గురు వ్యక్తుల్ని మరువకూడదని వారిలో ఒకరు మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు,మనకు అన్నం పెట్టే అన్నదాతను, విద్యాబుద్ధులు చెప్పే గురువును ఎప్పుడూ మరవకూడదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవడానికి ప్రవేట్ టీచర్ల పాత్ర కూడా ఎంతో ఉందని వారి మేలు ఎన్నటికీ మరవనని అన్నారు. ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ విద్యను వ్యాపార ధోరణితో కాకుండా, మంచి కార్పొరేట్ స్థాయి విద్యను విద్యార్థులకు అందించాలనికోరారు. మిర్యాలగూడలో సంస్థను స్థాపిం చినందుకు డైరెక్టర్ మొహమ్మద్ నూరుద్దీన్ ను ప్రశంసించారు. ఇంకా భవిష్యత్తులో ఇలాంటి వార్షికోత్సవాలు చాలా జరపాలని విద్యార్థులకు మంచి క్వాలిటీ విద్యను అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు చలపతిరావుడైరెక్టర్ ఎండి నూరుద్దీన్, ప్రిన్సిపాల్ కే. రాధిక ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తిరుపతమ్మ కళ్యాణం సందర్భంగా అన్నదానం

**చిలుకూరులో బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ, జడ్పిటిసి, ఉత్సవ కమిటీ సభ్యులు**

చిలుకూరు : ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి): చిలుకూరు గ్రామంలో నిర్మించిన శ్రీ గోపయ్య సమేత లక్ష్మి తిరుపతమ్మ వార్ల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం, కోలాట ప్రదర్శనను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంను ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఆదివారం బోనాలు సమర్పించు కార్యక్రమం ఉన్నట్లుగా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ వేడుకల్లో ఏకపక్ష నిర్ణయాలతో, గిరిజనుల మధ్య చిచ్చుపెట్టిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ, ఫిబ్రవరి 24:-సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఏకపక్షంగా నిర్వహించారని, గిరిజనులను విచ్ఛిన్నం చేసెందుకు యత్నించారని ఆలిండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గం అధ్యక్షులు డి. చిట్టిబాబునాయక్, దామరచర్ల జడ్పిటీసి లలితహాతిరాంనాయక్,మాజీ సర్పంచ్ డి. రవినాయక్ లు ఆరోపించారు. శనివారం క్యాంపులో ఏర్పాటు చేసిన విలేఖరులసమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు గతంలో తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించామని, బిఆర్ఎస్ 2015నుండి అధికారికంగా నిర్వహిస్తు వచ్చిందన్నారు.తాము పార్టీలకతీతంగా అందరిని ఆహ్వానించామని ఆయన అన్నారు. నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయకుండా ఎమ్మెల్యే తానే అన్ని అయి చేశారని గిరిజనులను వేడుకల పేరిట విడదీశారని ఆరోపించారు. తాము నిర్వహించినప్పుడు గిరిజన నేతలకు గౌరవమిచ్చామని, సభా వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో గిరిజన నేతల ఫోటోలు లేవని గిరిజనేతరుల ఫోటోలుండటం విడ్డురమన్నారు.ఉత్సవానికి 3 లక్షల రూపాయలు కేటాయించినా,పేలవంగా వేడుకలు నిర్వహించారని వారు ఆరోపించారు. గిరిజనులను తక్కువ అంచనా వేయొద్దని తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని వారన్నారు. సమావేశములో ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు వీరనాయక్, వెంకటేశ్వర్లు,రాంబాబు, రాంచందర్ నాయక్,, సైదానాయక్, వినోద్ నాయక్, సురేష్ నాయక్, సచిన్ తదితరులున్నారు.





## రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో ఆర్థిక భరోసా

**మండల వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య.**

మునగాల ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): మునగాలజి మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో శనివారం తాడ్వాయి గ్రామ పంచాయతీ పరిధిలోనీ చిర్రా శీరిష,బానోత్ సంధ్య లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య,తాహశ్ధీర్ వలిగొండ ఆంజనేయులు కలసి లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండిళ్లకు పెద్దన్నలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనెపల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు




రాజాపేట, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో ఇంటర్ సీనియర్ విద్యార్థులకు శనివారము వీడుకోలు సమావేశం స్థానిక శ్రీ సరస్వతీ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ సోమసాని సురేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పొండెంట్ పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు జీవితంలో తమకంటూ ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి, కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గుర్రం పాండు, నగేష్, కృష్ణ ,రవి ,శ్రీను, పునరాజ్ ,మాధురి ,కరుణాకర్ ,అనిల్ ,ప్రశాంత్ ,శ్రావణ్ ,లావణ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్టీ నేషన్ కంపెనీలకు తప్ప మోడీ ప్రభుత్వానికి ప్రజలు,రైతులు, కార్మికులు అంటే గిట్టదు.

రాజాపేట, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి) 2020 లో మోడీ తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని 13 నెలలుగా పోరాడిన ఫలితంగా దిగివచ్చిన మోడీ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయకతప్పలేదని, ఆ సందర్భంగా రైతులకు ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటైన కనీస మద్దతు ధరను నేటికీ అమలు చేయకపోవడం,చట్టం చేస్తానని చెప్పి ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని ఢిల్లీలో రైతులు మోడీ ని నిలదిస్తుంటే తట్టుకోలేక రైతు ఉద్యమంపై కక్ష్య పూరితంగా వ్యవహరిస్తూ,పంజాబ్, హర్యానా బార్డర్ లో రైతులపై రబ్బరు బుల్లెట్ లతో కాల్పులు జరిపి ఒక యువ రైతు ను కాల్చి చంపిన మోడీ ప్రభుత్వం రైతుల పక్షపాతి ఎలా అవుతుందని,ఇది ముమ్మాటికీ బడా కార్పోరేట్, మల్టీ నేషన్ కంపెనీలకు(ఎం ఎన్ సీ)రైతు ప్రయోజనాలను,వ్యవసాయ రంగాన్ని, రైతు భవిషత్ ను నాశనం చేయడమేనని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ స్పష్టం చేశారు. శనివారం రాజా పేట మండలం కేంద్రంలో, ఐ ఎఫ్ టి యు, ఇతర విప్లవకర ట్రేడ్ యూనియన్ లు,శుభకరన్ హత్యను ఖండిస్తూ నిరసనలు తెలియజేసారు. ఈ సందర్భంగా




జనార్ధన్ మాట్లాడుతూ,భారత్, పాకిస్తాన్,చైనాలకు బార్డర్ లలో యుద్ధం జరిగినట్లుగా దేశానికి తిండి పెడుతున్న,దేశ ఆర్థిక అభివృద్ధికి కీలక పాత్రను పోషిస్తున్న రైతులు,మోడీ గతంలో ఇచ్చిన హామీలలో ముఖ్యమైనది కనీస మద్దతు ధరను చట్టం చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకపోవడం ను తప్పు పడుతూ,ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుంటే జవాన్ లతో,పోలీస్ లతో కాల్పులు జరపడం,రైతులను హత్యలు చేయడం దేనికి సంకేతం అని నిలదీశారు. దేశానికి వెన్నెముక,అన్నదాత రైతు పై రబ్బరు బుల్లెట్ లు, భాష్పవాయువు, వాటర్ కెనాన్ లు, టియర్ గ్యాస్ లు,రోడ్ పై ట్రాక్టర్ లు రాకుండా ఇనుప మేకులు, ముళ్ళకంచెలు,తీవ్రమైన నిర్భందంతో అడ్డుకోవడం, అణిచివేత ను అమలు చేయడం,రాముడి ఇంటింటికి అక్షింతల పేరుతో మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు.ఇలాంటి దగాకోరు పాలనకు చరమగీతం పాడేందుకు దేశ ప్రజలు, రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉండా లని జనార్ధన్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుగ్గ నర్సింహులు, బైకని బిక్ష పతి,బుగ్గ కొమురయ్య, కొలిపాక బాలయ్య, కాకళ్ల సిద్దులు, కొజిగ వీరయ్య,మేక ఉపేందర్,ఎర్రగోకుల రంజిత్,దోమల పాండు తదితరులు పాల్గొన్నారు.



## జడ్.పి.హెచ్.ఎస్ రాజపేటలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు.

రాజాపేట, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): రాజపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం జరుపుకున్నారు. ఉదయం పూట నుండి చురుకుగా పాల్గొని వివిధ బాధ్యత విద్యార్థులు చక్కగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా చక్కటి బోధన చేస్తూ ఇటు విద్యార్థులను అటు ఉపాధ్యాయులను ఆకట్టుకున్నారు. అలాగే వివిధ హోదాల్లో విద్యార్థులు గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి విద్యాశాఖ మంత్రి వరకు అలరించారు.

అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి అధ్యక్షత వహించి విద్యార్థులు తాము కోరుకున్న రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి, విధుల పట్ల అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలిపారు.విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి సాధించుటకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా చక్కటి ప్రతిభ కనబరిచి వివిధ బాధ్యతలలో పనిచేసిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా మన్నే రమ్య, విద్యాశాఖ మంత్రిగా మాలోత్ ప్రియాంక, జిల్లా కలెక్టర్ గా మాడోత్ దీపిక, ఎమ్మెల్యేగా సాయి చరణ్య, ఎంపీపీగా బొద్దుల సాయి తేజ, జడ్పిటిసిగా భూక్య అఖిల్, సర్పంచ్ గా తులసి విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తొలిసారి జరిగిన యాదాద్రి మేడారం చల్లూరు జాతరకు 50 వేల భక్తులు హాజరు

వంచ వీరారెడ్డి

రాజాపేట ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలంలోని చల్లూరు రెవెన్యూ పరిధిలో యాదాద్రి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మొదటిసారిగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తాజా మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి తెలిపారు. శనివారం జాతర ముగింపు సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారుగా 50వేల మంది భక్తులు అమ్మవారులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారన్నారు. చల్లూరు గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మొదటిసారిగా నిర్వహించిగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వచ్చిన భక్తులకు పొట్టిమర్రి ఎక్స్ రోడ్ మరియు బేగంపేట్ ఎక్స్ రోడ్ నుంచి భక్తుల కొరకు ఉచిత ఆటో, మంచినీరు భోజనము వైద్యము అందించమని ఆలయ నిరాకులు తెలిపారు. ఈ నెల 20 ఎల్లమ్మ బోనాలతో ప్రారంభమైన ఈ జాతర 24 శనివారం సమ్మక్క సారక్క వన ప్రవేశంతో జాతర మహా ఘట్టం ముగిసిందన్నారు . ఈ జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలింపు

దేవరకొండ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ) రోజు మాదిరి ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా విషయం తెలుసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ సైదులు సాయంత్రం సమయంలో సూర్య తండ నుండి దేవరకొండకు వస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నారు ట్రాక్టర్ నెంబర్ %ూ05ఖజ%8149 గా గుర్తించి ట్రాక్టర్ డ్రైవర్ కొర్ర విజయ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ సైదులు తెలిపారు అక్రమంగా ఇసుక తరలిస్తే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..



## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేల




గరిడేపల్లి ఫిబ్రవరి 24(ప్రజా జ్యోతి): విద్యార్థుల క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను క్రమంగా విని పదవ తరగతి విద్యార్థులు 10 పరీక్షల్లో 10/10 సాధించి పాఠశాలను జిల్లాలో ముందంజలో ఉంచి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని గరిడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారి గూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవని ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు నిర్వహించే బాధ్యతలను నేడు విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు సువర్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వలన వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని అన్నారు.స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పిల్లలు చక్కని వస్త్రాలంకరణ తో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు తగదు

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, ఫిబ్రవరి 24, ( ప్రజా జ్యోతి ): జరిగిన నిజా నిజాలు తెలుసుకోకుండా కొందరు తనపై అసత్య ప్రచారాలు చేయటం తగదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ )అన్నారు.మిర్యాలగూడ పట్టణంలో శనివారం నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం సంత సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తున్నందున పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క గిరిజన నేతలను తానే ఫోన్ చేసి ఆహ్వానించానని స్థానిక బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన సభలో బిఎల్ఆర్ వ్యాఖ్యానించారు.మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు,జూలకంటి రంగారెడ్డిలతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులకు పార్టీ గిరిజన ముఖ్య నాయకులకు తాను స్వయంగా ఫోన్ చేశానన్నారు.ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావును ఆహ్వానించేందుకు తాను పలుమార్లు ఫోన్ చేయగా స్పందించలేదని అన్నారు.ఈ నేపథ్యంలో నిజా నిజాలు తెలుసుకోకుండా కొంతమంది పనిగట్టుకొని తనపై తప్పుడు ప్రచారాలు చేయడం సబబు కాదంటూ సభాముఖంగా తెలిపారు.

## చిలుకూరు ఎంపీడీవోకు సన్మానం



రూరల్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ) చిలుకూరు ఎంపీడీవో ఐదు సంవత్సరాలు బదిలీపై కోదాడ. వెళ్తున్న అందుకు సన్మానం. చిలుకూరు ఎంపీడీవో ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై చర్ల మండలానికి వెళ్తున్న సందర్భంగా శ్రీ గౌరవనీయులైన కనపర్తి ఈదయ్య గారికి ఆత్మీయ వీడ్కోలు సభలో చిలుకూరు మండల సర్పంచులు సన్మానించు కార్యక్రమం.

## ఇంటిపన్ను వసూలుకు 5 ప్రత్యేక బృందాల ఏర్పాటు

మునిసిపల్ కమీషనర్ యూసుఫ్



మిర్యాలగూడ,ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి): మిర్యాల గూడ మునిసిపల్ పరిధిలో ఇంటిపన్ను వసూళ్ల కోసం ప్రత్యేకంగా ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్టు స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్, వ్యాపార భవనాలపై ఉన్న ప్రస్తుత,గత బకాయిలు కలిపి మొత్తం నేటి వరకు రూ25.49కోట్ల రూపాయలు కాగా రూ5.50కోట్లు వసూలు చేశా మని బకాయి రూ.19.98కోట్ల రూపాయలు ఉన్నాయని ఆయన తెలిపారు. గృహాల, గృహేతర, మిశ్రమ భవనాల పన్నులు 22.05 కోట్ల రూపాయలు ఉండగా ఇప్పటివరకు రూ.5.24కోట్ల రూపాయలు వసూలు చేశామని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు 68.02లక్షలు బకాయి ఉండగా రూ.30.76లక్షలు చెల్లించారని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు రూ.27.08లక్షలు బకాయిలలో 1.89లక్షలు చెల్లించారని తెలిపారు. ఎన్ఎస్పీ క్యాంపు క్వార్టర్స్, ఈఈ, ఎస్ఈ కార్యాలయాలు రూ.40,57,673లు, హనుమాన్ పేట్ లో దుకాణ సముదాయం రూ89,31,303లు, మిర్యాలగూడ ఫంక్షన్ హాల్ రూ.9,76,164లు భారీ బకాయిలున్నారని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ నోటీసు పంపామని, చెల్లించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఆయన వెంట రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి ఉన్నారు.

# పోవమ్మా తల్లీ.. పోయిరావమ్మా....

# తల్లీ కూతుళ్ళ వనప్రవేశంతో ముగిసిన జాతర..



రాజాపేట, ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ) రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర రాజపేట మండలంలోని మూడు ప్రదేశాలలో శనివారం సమ్మక్క సారలమ్మ వనప్రవేశంతో ముగిసింది. ఈ సందర్భంగా ఈనెల 20వ తేదీ నుండి నాలుగు రోజులపాటు జరిగిన జాతరకు సుమారు లక్షమంది భక్తజనులు అమ్మవార్ల దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో హాజరై తమ భక్తిని చాటుకున్నారు. రాజపేట మండలంలోని చిన్న మేడారం, చల్లూరు యాదాద్రి మేడారం, లక్ష్మక్క పెల్లి గ్రామాలలోఈ జాతరలు జరిగాయి. ఈనెల 20వ తేదీన ఎల్లమ్మ బోనాలతో ప్రారంభమై, 21వ తేదీన సారలమ్మ గద్దె పైకి ఆగమనం,22వ తేదీన సమ్మక్క గద్దె పైన కొలువు తీరడం, 23వ తేదీన మొక్కులు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులకు వసతులు ఏర్పాటు చేశారు. చల్లూరు జాతరలో ఉచిత రవాణా, స్థలసదుపాయాలు, వైద్యం, నీటి సరఫరా, ప్రసాదం, మజ్జిగ ఉచితంగా అందజేశారు. మొదటిసారి జాతర ప్రారంభమైనప్పటికీ చల్లూరుకు అధిక సంఖ్యలో భక్తులు రావడం విశేషం. చిన్న మేడారంలో చింతల ఐలమ్మ, యాదాద్రి మేడారం చల్లూరు లో ఉచింతల పోచమ్మ భూపాల్ ఉపేందర్ సరిత పూజారులుగా పూజలు చేశారు. సుమారు 150 మందికి పైగా వివిధ హోదాలలో గల పోలీసు, అధికారులు విధులు నిర్వర్తించారు. డీసీపీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో ఏసీపీ రమేష్ ఎగిరిగుట్ట సీఐ వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో రాజపేట ఎస్సై బందోబస్తు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు మోత్కుపల్లి నర్సింలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, అదనపు కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్డిఓ అమరేందర్ దంపతులు, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, పడాల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాజపేట మండల వివిధ పార్టీల అధ్యక్షులు కాయితీ బాలు రెడ్డి, నమిల మహేందర్ గౌడ్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, చిగుళ్ల లింగం, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీపీ గోపగాని బాలమ్మని యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ సర్పంచ్ లు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, స్థానిక అన్ని పార్టీల పెద్దలు, ప్రత్యేక అధికారులు కార్యదర్శులు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. చల్లూరు లో మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి, కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు కంచర్ల రామచంద్రారెడ్డిలు జాతర ఏర్పాట్లు నిర్వహణ కార్యక్రమాలు చేపట్టగా, లక్ష్మక్క పల్లి లో ఒకే కుటుంబం కు చెందినవారు జాతర నిర్వహించగా, 30 సంవత్సరాలుగా చిన్న మేడారంలో జరుగుతుండగా ఈసారి 15వ, జాతర జరగడం విశేషం. 11 మంది ట్రస్టు సభ్యులు నిర్వాణ బాధ్యతలు తీసుకోగా ప్రత్యేకంగా ఈసారి ఇన్చార్జీలుగా చింతల అంజయ్య, చింతల సంపత్, చింతల సత్తయ్య, చింతల నరేందర్ లు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర సజావుగా జరిగేలా వ్యవహరించారన్నారు. ముగింపు రోజు మొక్కులు చెల్లించుకునేందుకు వేలాది మంది భక్తులు జాతరలో పాల్గొన్నారు. శనివారం అమ్మవార్ల వనప్రవేశం సాంప్రదాయ రీతిలో నిర్వహించారు.





## న్యాయవ్యవస్థ బలోపేతానికి కోదాడ బార్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయం

కోదాడ రూరల్ ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి ): హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే. కేసులు పెండింగ్లో ఉంచకుండా సామాన్య మానవునికి సత్వరం న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే అన్నారు. శనివారం కోదాడ కోర్టులో సబ్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ల కోర్టుల ప్రారంభోత్సవంతోపాటు కోదాడ కోర్టు భవనానికి శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. వివాహ సంబంధాల వివాదాలతో న్యాయం కోసం కోర్టు కోస్తున్న మహిళలను పదేపదే కోర్టులకు తిప్పకుండా సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకే అదనపు కోర్టులను మంజూరు చేస్తున్నామని చెప్పారు. కోర్టు బారు అసోసియేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

## చిరుకు జ్ఞాపికను అందజేసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు



హాలియా,ఫిబ్రవరి24(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ వజ్ర తేజ రైస్ ఇండస్ట్రీస్ లో శనివారం యువి క్రియేషన్స్ సమర్పించిన వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటించిన విశ్వంభర షూటింగ్ సినిమా షూటింగ్ నిర్వహించారు. హమాలీల ధాన్యం దిగుమతి చేసే సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఉదయం 8 గంటలకే సినిమా షూటింగ్ ప్రారంభం కావడంతో చిరంజీవిని చూడడానికి అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు.ఎవరికి అనుమతి లభించకపోవడంతో నిరుత్సాహంగా తిరిగి వెళ్లారు.హాలియాకు విచ్చేసిన పద్మశ్రీ చిరంజీవికి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వజ్ర తేజ రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టి ప్రోలు యాదగిరి సతి సమేతంగా జ్ఞాపికను అందజేసినారు.చిరంజీవితో పాటు ప్రముఖ ఆర్టిస్టులు రాజా రవీంద్ర, హరి వర్ధన్,వెన్నెల కిషోర్,జబర్దస్త్ ఫేమ్ చమక్ చంద్ర,ప్రవీణ్,రోహన్ తదితర ఆర్టిస్టులు రైస్ మిల్లులో జరిగిన షూటింగ్ పాల్గొన్నారు.






## ప్రత్యేక అధికారుల ఆదేశాలను బేఖతార్

**కార్యదర్శులు రాక గ్రామ పంచాయతీ కార్యాలయాలకు తాళాలు....**

**సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిలు....**



మోతె ఫిబ్రవరి 24( ప్రజాజ్యోతి ): కార్యదర్శులు సమయపాలన పాటించి గ్రామ పంచాయతీ కార్యాలయాలకు రాక తాళాలు తీసే నాధుడే కరువయ్యాడని వైనం సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కార్యదర్శులు గ్రామాలకు రావడం పూర్తిగా మానివేశారు ప్రజలు వాపోతున్నారు.జనవరి 31 తారీకుతో సర్పంచుల పదవి కాలం ముగియడం తో మండల ప్రత్యేక అధికారుల పాలన ఏర్పాటయింది. ఈ నేపథ్యంలో సుమారు ఇరవై తొమ్మిది గ్రామాల కు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు.ఏ ఊరు చూసిన ఏమున్నది గర్వకారణం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైందని గ్రామస్తులు అంటున్నారు.గ్రామాల పరిస్థితి నిరంతరం గ్రామాలలో పర్యటించి గ్రామం లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయవలసినఅవసరం ఎంతైనా ఉంది.అయినప్పటికీ గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండకుండా వారికి అవసరం ఉంటే వస్తారు.లేదంటే గ్రామానికి రావడం లేదని అయ గ్రామాల ప్రజలు చర్చించు కుంటున్నారు.వేసవి కావడం తో గ్రామాలలో నీటి యెద్దడి నీ నివారణ చర్యలు చేపట్టి త్రాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామాలలో ఏ విధుల్లో, సైడ్ కాలువల్లో చూసిన చెత్త పేరుకొని చెప్పే వారు లేక పనులు చేసే వారు లేరని విమర్శలు వస్తున్నాయి.అంతకు తగ్గట్టు గా కార్యదర్శుల పని తీరుకు నిదర్శనంగా మండల పరిధిలోని తుమ్మ గూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనం లోని చెట్లు ఆ గ్రామ రైతు తన కు చెందిన భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడం ఏమిటని గురువారం రోజున చెట్లు నరికి నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటన పై స్థానిక గ్రామ కార్యదర్శి వివరణ అడగగా ఈ విధంగా వివరణ ఇచ్చారు.

## గ్రామ కార్యదర్శి మోహన్ వివరణ

గతంలో పల్లె ప్రకృతి వనం కు సుమారు ఐదు గుంటల భూమిని గ్రామ పంచాయతీ కి అమ్మినట్లు గ్రామస్తులు తెలిపారని కొంత మేరకు డబ్బులు తీసుకొన్నట్లు చెప్పారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం తో ప్రతి ఊరు వాడ పచ్చ ధనం పరిశుభ్రత పై వేల కోట్లు ఖర్చు చేసి పచ్చని పల్లెలు చేయడం తో నేడు కొందరి స్వప్రయోజనాల కోసం చెట్లను నరికి వేస్తున్నారని పల్లె ప్రకృతి వనాల పై పర్యవేక్షణ లోపం తో ప్రభుత్వ లక్ష్యం నిరుకారుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయ పాలన లేక పోవడం గ్రామాల లో పర్యవేక్షణ లోపం తో గ్రామాల అభివృద్ధికి ఆటంకంగా ఉన్నదని అధికారుల తీరుకు నిదర్శనంగా పలువురు చర్చించు కుంటున్నారు.



## జడ్పీహెచ్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

అనంతగిరి ఫిబ్రవరి 24 (ప్రజా జ్యోతి): మండలంలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా తమ విధులను నిర్వర్తించారు. ప్రధానోపాధ్యాయురాలుగా ఎస్కే సమీరా, ఎంఈఓ ఏ చందు, డీఈవో ఎం శ్రీజ,కలెక్టర్ అలేఖ్య,విద్యాశాఖ మంత్రిగా పి భవానీ మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విద్య బోధన చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో నిర్వహణ సామర్థ్యం పెంపొందించుటకు తోడ్పడటమే కాక భవిష్యత్తులో ఆయా విద్యార్థులకు మధుర స్మృతులుగా ఉంటాయని కొనియాడారు. అనంతరం సాయంత్రం జరిగిన సమీక్షి కార్యక్రమాలలో విద్యార్థులందరూ తమ అనుభవాలను పంచుకున్నారు. స్వపరిపాలన దినోత్సవంలో ప్రతిభను చూపిన విద్యార్థులకు బహుమతులను ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ వనం సత్యనారాయణ,కుమారి జయ,ఎం మంగమ్మ, శ్రీధర్, స్టాలిన్,బాలేమియా, విజయలక్ష్మి, శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు,పిఈటి నరేష్ ,రమేష్, శ్రీనివాస్, రవి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.